మున్సిపల్ కార్మికులకు శ్వెట్టర్ల పంపిణీ

నవ తెలంగాణ - సిద్దిపేట



మున్సిపల్ కార్మికులకు శ్వెట్టర్లు పంపిణీ చేసినట్లు ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె బాలకిషన్‌గౌడ్ తెలిపారు. సిద్దిపేట కోమటి చెరువు కట్టపై పని చేస్తున్న మున్సిపల్, టూరిజం శాఖకు చెందిన మహిళ కార్మికులకు నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం అసోసియే షన్ ఆధ్వర్యంలో శెట్టర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట కోమటి చెరువు కట్టను ఎప్పటికప్పుడు క్లిన్ అండ్ గ్రీన్ చేస్తూ, పట్టణ ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం పనిచేస్తున్న కార్మికుల కోసం తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ నేతలు మెర్గు యాదగిరి గౌడ్, కెమ్మసారం దుర్గయ్య, కొండ రాజు, కుంబాల పద్మారెడ్డి, నాయిని జైపాల్ రెడ్డి, గంధం కరుణాకర్ రెడ్డి, బొల్గం అంజయ్య, చుక్క చంద్రం, మల్లేశం, శంకర్, రమేష్, శ్రీను, ఆంజనేయులు, సతీష్, చంద్రం, కృష్ణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 02 జనవరి 2024 | www.navatelangana.com

మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ మండలం కొల్లూరులో వీఆర్ఏ కవిత మృతి చెందడంతో అనాథలైన పిల్లలకు సాయం అందించారు. సోమవారం నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం చేశారు. గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామానికి చెందిన నీరుడు భాస్కర్ ఏడాది క్రితం, భార్య కవిత దరు రోజుల క్రితం ఇద్దరు అనారోగ్యంతో మరణించారు. ముగ్గురు పిల్లలు కావ్య, శ్రీవాణి, కుమార్ అనాథలయ్యారు. నానమ్మ, తాతయ్య కూడా లేకపోవటంతో అమ్మమ్మ దగ్గర ఉంటున్నారు. పూట గడవటమే కష్టంగా ఉన్న నిరుపేద కుటుంబానికి నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యం, నిత్యావరసరాలు, బ్లాంకెట్లు, స్వెటర్స్ అందించి నూతన సంవత్సరం రోజు మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో కర్నాటి నరేష్, పులిరాజు, బాలు, మైసయ్య, నర్సింహ, సాయి కుమార్ పాల్గొన్నారు. సహాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌ను గ్రామస్తులు అభినందించారు.

గవర్నర్ తమిళిసైని కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్



రాజ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను సోమవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శుభాకంక్షలు తెలిపారు.

గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవ తెలంగాణ- గజ్వేల్



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందర రాజన్‌ను హైదరాబాద్‌లోని రాజ్‌భన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రెప్ప వెనుక స్వప్నం కథా సంపుటి ఆవిష్కరణ

నవ తెలంగాణ- దుబ్బాక



దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డుకు చెందిన కవయిత్రి ఎర్రగుంట సుజాత ప్రసాద్ రచించిన 'రెప్ప వెనుక స్వప్నం' కథా సంపుటిని రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సోమవారం రాజ్ భవన్‌లో గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. రచయిత్రి సుజాత ప్రసాద్ తన స్వహస్తాలతో చిత్రించిన గవర్నర్ చిత్రపటాన్ని గవర్నర్ సౌందర రాజన్‌కు బహూకరించారు.

స్వేరోస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సురేశ్ కుమార్

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామానికి చెందిన బొర్ర సురేశ్ కుమార్ స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సోమవారం నియామకమయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమాకానికి సహకరించిన స్వేరోస్ నెట్ వర్క్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ ప్రవీన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మామిడాల ప్రవీన్, చీఫ్ కన్వీనర్ బల్గూరీ దుర్గయ్య, రాష్ట్రాధ్యక్షుడు చిలుకబత్తిని వీరయ్యకు బొర్ర సురేశ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-చేర్యాల



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చేర్యాల మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ ల ఫోరం చేర్యాల మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, శివగారి అంజయ్య, సూటిపల్లి బుచ్చిరెడ్డి, పచ్చిమడ్ల సాయి, కొంగరి గిరిధర్ తదితరులు ఉన్నారు.

హెచ్‌సీఏ బాలుర అండర్ 14 లీగ్స్ మ్యాచ్‌కు ఎంపికైన సిద్దిపేట క్రీడాకారులు

నవ తెలంగాణ - సిద్దిపేట



డిసెంబర్ 22 నుండి 24 వరకు హైదరాబాద్ క్రికెట్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం ఉప్పల్‌లో తెలంగాణ స్థాయి ఓపెన్ సెలక్షన్స్ నిర్వహించారు. సిద్దిపేట క్రీడాకారులు ఎంపికైనట్లు సిద్దిపేట క్రికెట్ క్లబ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అసోసియేషన్ క్రీడాకారులు ఉండ్రాళ్ల సాయి హర్షిత్, పాశికంటి హర్షదీప్, సముద్రాల హర్షిత్ ఎంపికయ్యారని తెలిపారు. వీరు జనవరి 4 నుండి హైదరాబాదులో హెచ్‌సీఏ ఆధ్వర్యంలో నిర్వహించే లీగ్ మ్యాచ్ లో ఆడతారని తెలిపారు. మాజీ మంత్రి హరీశ్ రావు కృషి వల్ల సిద్దిపేట నుండి క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను కోచులు విజయ్ బజ్జీ, మధు, బాబు, మాజిత్ అభినందించారు.

విరాహత్‌ను సన్మానించిన నేతలు

నవ తెలంగాణ -గజ్వేల్, కొండపాక



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గజ్వేల్ మట్టిబిడ్డ విరహత్ అలీని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ కలిసి శాలువాతో సన్మానించారు. బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలతో పాటు పేదల గొంతుకగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ... అటు జర్నలిస్టు యూనియన్ ఇటు పేదల సమస్యల పరిష్కారం కోసం 30 సంవత్సరాలుగా పని చేస్తున్న విరహాత్ అలీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల దేవి రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ అరిగే అశోక్ ఏళ్ళు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందించినందుకు అభినందనలు

నవ తెలంగాణ - సిద్దిపేట



నూతన సంవత్సరం సందర్భంగా తన వద్ద వచ్చే శ్రేయోభిలాషులు, అధికారులు ఎవరైనా బొకేలు, శాలువాలకు బదులు పుస్తకాలు తీసుకురావాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆయన సూచన మేరకు నోటు పుస్తకాల అందించినందుకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అభినందనలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. బొకేలకు బదులు బుక్‌లు అందించాలని, నిరుపేద విద్యార్థులకు అవి అందించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిసిసి మైనారిటీ అధ్యక్షులు మజర్ మాలిక్, పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్, ఎస్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాషద్, ఆయిబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే లక్ష్యం

నవ తెలంగాణ -రాయపోల్



ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు పుర్ర నర్సింలు అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో రెండు అమలు చేస్తున్నామని, మిగతా గ్యారెంటీలను కూడా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినిరయోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్య స్థాపన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

కల్వర్టు నిర్మాణమెప్పుడో?

- మల్లన్నసాగర్ కాల్వ నిర్మాణం పూర్తి
- కల్వర్టు నిర్మించడం మరిచిన కాంట్రాక్టర్లు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- నార్లాపూర్‌లో కల్వర్టు నిర్మించాలని గ్రామస్తుల వేడుకోలు





నవతెలంగాణ- నిజాంపేట

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ కాల్వల ద్వారా నీటిని తరలించి చెరువులను, కుంటలను నింపి రైతులకు అందించాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాల్వల నిర్మాణం చేపట్టింది. నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామంలో కాల్వలు తీశారు. కల్వర్టులు నిర్మించడం మరిచారు. కాల్వల పనులు కూడా అక్కడక్కడా సగం పూర్తి చేసి వదిలేశారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కల్వకుంట, వెంకటాపూర్, రజాక్‌పల్లి, నార్లాపూర్, పులిమామిడి గ్రామాల ప్రజలు, వందల కొద్ది వాహనాలు నిత్యం నడుస్తుంటాయి. మల్లన్నసాగర్ కాల్వపై కల్వర్టు నిర్మించకపోవడంతో రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా పనులు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని పేర్కొంటున్నారు. పాలకులు, అధికారులు పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులను అసంపూర్తిగా వదిలేశారు. సకాలంలో బిల్లులు రాకపోవడంతో పనులు పూర్తి చేయలేకపోయామని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. గత ప్రభుత్వం తప్పిదాలతోనే కాల్వ పనులు పూర్తి చేయలేకపోతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి నార్లాపూర్ గ్రామంలో మల్లన్నసాగర్ కాల్వపై కల్వర్టులు నిర్మించాలని వేడుకుంటున్నారు.

కల్వర్టు నిర్మించాలి



కాల్వ పనులు మొదలుపెట్టి దాదాపు మూడు సంవత్సరాలు దాటింది. ఈ దారిపై నిత్యం వందల కొద్ది వాహనాలు నడుస్తుంటాయి. రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్వర్టు నిర్మించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మల్లన్నసాగర్ కాల్వపై కల్వర్టు నిర్మిస్తే ఇబ్బందులు తొలగిపోతాయి.

- సిగుళ్ల లింగం, నార్లాపూర్

ఇబ్బందులు తొలగించండి



నార్లాపూర్, పులిమామిడి గ్రామాల మధ్య మల్లన్న సాగర్ కాల్వ నిర్మించారు. కల్వర్టులు మర్చారు. కల్వర్టు కట్టలేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్, గజ్వేల్లి, చేగుంట, దౌల్తాబాద్, ప్రధాన నగరాలకు వెళ్లాలంటే ఈ రోడ్డు ప్రధానమెంది. అధికారులు స్పందించాలి.

- బత్తుల నరసింహులు, నార్లాపూర్

భీమాకోరెగావ్ అమరుల త్యాగం మరువలేనిది

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

పీష్వాల అరాచకాలను భరించలేక కొదమసింహాల వలె యుద్ధం చేసిన మహర్ వీరుల పోరాట పటిమ ఎంతో గొప్పదని దళిత ప్రజా సంఘాల నాయకులు కేడం లింగమూర్తి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహారాష్ట్రలోని పూణే ప్రాంతంలో పీష్వాల నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా 1818 జనవరి 1న మహర్లు చేసిన చారిత్రాత్మక పోరాట దినాన్ని దళిత, బహుజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నియంతృత్వ ధోరణి భరించలేక బానిస సంకెళ్ల తెంచుకొనుటకు మహర్ వీరులు ప్రాణాలకు తెగించి పోరు చేశారని అన్నారు. వారి పోరాట స్ఫూర్తి ఎందరికో ఆదర్శమైందని కొనియాడారు. నిమ్న వర్గాల తొలగించుటకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాదెపాక రవీందర్, ముక్కెర సంపత్ కుమార్, మేకల వీరన్న యాదవ్, కొయ్యడ కొమురయ్య, వడ్డేపల్లి మల్లేశం, ఎనగందుల శంకర్, మారపల్లి సుధాకర్, కొత్తపల్లి అశోక్, చందుల వీరసోమయ్య, వెన్న రాజు, వేల్పుల రాజు, కోతి యాదగిరి, రుద్రారపు శరత్, పొన్నాల అశోక్ పాల్గొన్నారు.





నవ తెలంగాణ -గజ్వేల్

అంటరానితనాన్ని శాశ్వతంగా ఉండాలని, ఇంకా బానిసత్వం కింద మగ్గాలని అణిచివేసిన పిష్వా బ్రాహ్మణులపై తిరుగుబాటు చేసి వారి ఓడించిన భీమాకొరెగావ్ మహర్ వీరుల వారసత్వాన్ని బహుజనులు కొనసాగించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పిలుపునిచ్చారు. భీమాకోరెగావ్ విజయ్ దివాస్ సందర్భంగా సోమవారం గజ్వేల్ మండల్ బెజుగామ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి మహర్ వీర యోధులకు జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ 1818 జనవరి 1న 28 వేల పిష్వాల సైన్యాన్ని 500 మంది మహర్ వీరులు ఓడించి చారిత్రకమైన విజయం సాధించారని గుర్తు చేశారు. ప్రతి జనవరి 1న డాక్టర్ అంబేద్కర్ భీమ్ కోరెగావ్ వెళ్లి మాహర్ వీరుల స్థూపానికి నివాళులర్పించేవారని వేణు గుర్తు చేశారు. మహర్ వీరుల విజయాన్ని స్ఫూర్తితో బహుజనులు ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అండాలు సత్యనారాయణ, గ్రామ అంబేద్కర్ యువసేన యూత్ అధ్యక్షులు దివాకర్,యూత్ సభ్యులు రాజు,మధు, కరుణాకర్ అనిల్, చింటూ,నందు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాలలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని షాలేం ప్రార్థన మందిరంలో బ్రదర్ అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 150 మంది భక్తులు పాల్గొన్నట్లు విజయ్ కుమార్ తెలిపారు.

నవ తెలంగాణ కొండపాక

కొండపాక మండలంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రజలు దేవాలయాలను దర్శించుకుని పూజలు చేశారు. అర్ధరాత్రి నుంచి యువకులు టపాకాయలు కాల్చి కేరింతలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కొండపాక రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 2024 సంఖ్య ఆకారంలో కూర్చుని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

నవతెలంగాణ-సంగుసూరు

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరంకు వీడ్కోలు పలికారు. కేకులు కట్ చేసి పంచి పెట్టారు. ఒకరు కొకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం రంగు



రంగుల ముగ్గులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటిలో స్వీట్లు పంచుకొంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

నవ తెలంగాణ రాయపోల్

2023 పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఉల్లాసంగా ఆనందంగా కుటుంబ సభ్యులు స్నేహితుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం రాత్రి సమయం నుండి వేడుకలు ప్రారంభించి హుషారెత్తించే పాటలతోటి నృత్యాలు చేస్తూ యువత సందడి చేశారు. సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలకు కేకులు కట్ కట్ చేస్తూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్నేహితులు, కుటుంబ సభ్యులు చిన్న పెద్దా తేడా లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ నూతన సంవత్సరంలో కొత్త



కొత్త నిర్ణయాలు తీసుకొని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉదయం మహిళలు, ఆడపడుచులు ఇంటి ముందర రంగురంగులతో ముగ్గులు వేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే విధంగా సుందరంగా రంగవల్లులు వేశారు. వాకిళ్లను ముస్తాబు చేశారు. అలాగే దేవాలయాలలో ప్రేత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ కొండపాక

డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కొండపాక రుద్రేశ్వరాలయంలో నాయకులు పంబాల సురేందర్, రాంచంద్రం అంబటి రాజు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. సిరిసినగండ్ల గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అభయ జ్యోతి మనోవికాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



నవతెలంగాణ-మర్కుక్

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండలంలోని చేబర్తి గ్రామంలో జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్, మహేష్, యాదగిరి, శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



కార్యకర్తలు తదితరులున్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఇంద్ర పార్క్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి గ్రామపంచాయతీ వార్డులలో దరఖాస్తు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజ్ఞాపూర్‌లోని ఆశాజ్యోతి అనాథాశ్రమంలో పిల్లలకు దుప్పట్ల పంపిణీ, అయ్యప్ప దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలనలో సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి వ్యక్తి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి కార్యకర్త పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బెజగామ గోపాలరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,నాయిని తిరుపతి,సర్దార్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన ఎంపీపీ



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్‌ను సోమవారం హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ హనుమకొండలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ మంత్రికి కనగండ్ల తిరుపతి శుభాకాంక్షలు



నవతెలంగాణ-బెజ్జంకి

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును సోమవారం ఆయన నివాసంలో మండల బీఆర్ఎస్ నాయకుడు కనగండ్ల తిరుపతి మర్యాదపూర్వంగా కలిసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రికి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సత్ప్రవర్తనతో ముందుకు సాగాలి



నవతెలంగాణ-తొగుట

సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని రంగంపేట-రాంపూర్ పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి తెలిపారు. సోమవారం 2024 సంవత్సరం జనవరి 1ని పురస్కరించుకుని శ్రీ పీఠం పీఠాధిపతి శ్రీ మధుసుధానంద సరస్వతి స్వామితో కలిసి మండలంలోని రాంపూర్ మదనానంద సరస్వతి క్షేత్రంలో స్పటిక లింగేశ్వర స్వామికి 1100 లీటర్ల ఆవుపాలు, బాదాంలతో అభిషేకం చేశారు. సమాజంలో కోరికలు అధికమై కష్టాల పాలవుతున్నారని పేర్కొన్నారు. పరోపకారం కోసం పని చేయాలన్నారు. సాత్విక లక్షణాలను అలవర్చుకోవాలని కోరారు. ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ రాజ్ శాఖ ఈఎన్సీ సంజీవరావుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా డివైద్యనాథ్

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా డివైద్యనాథ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో అధ్యక్ష పదవి కోసం ఎన్నిక నిర్వహించారు. మొత్తం 244 మంది వ్యవసాయ అధికారులు ఓటింగ్లో పాల్గొనగా డివైద్యనాథ్‌కు 150 ఓట్లు వచ్చాయి. దీంతో రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షులుగా డివైద్యనాథ్ ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. సుదీర్ఘకాలం వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న వైద్యనాథ్ వ్యవసాయ అధికారుల సమస్యలు హక్కుల పరిష్కారం కోసం పని చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు, నాయకులు స్నేహితులు మిత్రులు బంధువులు వైద్యనాథకు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
మంగళవారం | 02 జనవరి 2024 | www.navatelangana.com

గర్భిణీలకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-కోహిర్

జాన్స్ అఫీషియల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని బిలాల్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సోమవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కె.నర్సింహులు, సర్పంచ్ ఏ.నర్సింహులు పాల్గొని.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జాన్స్ ఆఫీషియల్ యూత్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి సంఘసేవ కార్యక్రమాలు భవిష్యతలో మరిన్ని చేయాలని.. తమ తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాన్స్ ఆఫీషియల్ యూత్ సభ్యులు మహేష్, నారాయణ, శ్రీనివాస్, అలీమ్, రామరాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిర అక్షింతల ఊరేగింపులో ఎమ్మెల్యే

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నుంచి ఏర్పాటు చేసిన అయోధ్య శ్రీ రాముని పూజిత అక్షింతల ఊరేగింపులో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కార్పొరేషన్ కమిటీల్లో అవకాశం కల్పించాలి

ముఖ్యమంత్రికి విన్నవించిన ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి కార్పొరేషన్ కమిటీల్లో తనకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరినట్టు ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నర్సింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని సోమవారం కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కాగా గత 20 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాలో తన వంతుగా పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తూ వస్తున్నానని నర్సింహారెడ్డి తెలిపారు. ఇటు పార్టీ అటు కార్మికుల హక్కుల కోసం గత ప్రభుత్వాలతో రాజీలేని పోరాటం చేశామన్నారు. గత ప్రభుత్వ హయంలో అనేక కేసులతో ఒత్తిడిలు వచ్చినప్పటి కూడా కాంగ్రెస్ జెండా వీడలేదన్నారు. పారిశ్రామిక వాడలో పార్టీ కోసం పార్టీ అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అందువల్ల ప్రభుత్వం త్వరలో నియమించబోయే రాష్ట్రస్థాయి కార్పోరేషన్ కమిటీలలో నియమించాలని ముఖ్యమంత్రిని కోరారు.



మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రవీందర్‌గౌడ్

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహకు రాష్ట్ర కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షుడు, మాజీ లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. సోమవారం హైద్రాబాద్‌లోనీ మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసి..శాలువా, పుష్పగుచ్చంతో సత్కరించారు. ఈ సంరద్భంగా రవీందర్‌గౌడ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా దామోదర బాధ్యతలను చేపట్టడం అభినందనీయమన్నారు. వైద్య ఆరోగ్యశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించిందన్నారు. కరోనా ప్రభావంపై కూడా ఎప్పటి కప్పుడు మంత్రి సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు వైద్య సిబ్బందిని కూడా కరోనా నివారణ చర్యలు చేపట్టేందుకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను సమర్థవంతంగా అమలు చేసేలా సీఎం రేవెంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు.

నేడు నారాయణఖేడ్‌కు మంత్రి దామోదర

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ నియోజకవర్గంలో నేడు జరగనున్న పలు ప్రజా పాలన కార్యక్రమాల్లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొంటారని అధికారు లు తెలిపారు. హనుమంతరావు పేట్, మనసంపూర్ మంగల్పేట్ ఏరియా ఆసుపత్రి, ఆకుల లింగంపల్లిలో పర్యటిస్తారన్నారు.



ఘనంగా కాంగ్రెస్ నాయకులు మధు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట కాంగ్రెస్ నాయకులు చిట్యాల మధు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన్ను శాలువాతో సన్మానించి, కేక్‌కట్ చేయించి పలువురికి తినిపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, హరికృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, కృష్ణ, రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రామ మందిర అక్షింతలతో శోభా యాత్ర

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని శివానగర్, గడ్డపోతారం, మంగంపేట తదితర గ్రామాల్లో అయోధ్య రామ మందిర నిర్మాణం క్రమంలో భాగంగా వచ్చిన అక్షింతలతో సోమవారం భారీ శోభాయాత్ర నిర్వహించారు. అయా గ్రామాల్లో గల దేవాలయ ప్రాంగణాల నుంచి ఈ శోభాయాత్ర కార్యక్రమాలు మొదలవగా.. శివానగర్ గ్రామంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. భజనలు, కీర్తనలతో శోభ యాత్ర కార్యక్రమాలు ఆయా గ్రామాల్లో అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో శివనగర్ సర్పంచ్ రేఖా కృష్ణ, ఎంపీటీసీ బత్తుల సంతోషి మహేష్, మల్లెల ఆదిత్య వర్ధన్, గడ్డ పోతారం నారబోయిన శ్రీనివాస్, అగ్రహారం కుమార్, నర్సింగ్ రావు, పెంటేశ్, శివ, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పూలే సేవా సమితి నిజాంపేట్ మండలాధ్యక్షుడిగా సాయిలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ నియోజకవర్గ కార్యాలయంలో పూలే సేవా సమితి నిజాంపేట్ మండల అధ్యక్షుడిగా పేదరి సాయి లును సోమవారం నియమించారు. ఈ సందర్భంగా.. ఖేడ్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు మాట్లాడుతూ.. నిజాంపేట్ మండలంలో మండల స్థాయి, గ్రామస్థాయిలలో పూర్తి స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి మానవ హక్కుల పైన చట్టాల పైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యాంస్థలకు, ప్రజలకు భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, విధులు, బాధ్యతల గురించి తెలియచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ప్రజల సంతోషాలే పోలీసులకు వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజలు సుఖః సంతోషాలతో, ఆనందాల నడుమ వేడుకలు నిర్వహించుకున్నపుడే పోలీసులకు పండగ రోజు అని.. ప్రజల సంతోషాలే పోలీసులకు వేడుకలు అని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం అర్థరాత్రి సంగారెడ్డి చౌరస్తాలో కేక్ కట్ చేసి, జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి, వారి కుటుంబాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిత్యం సవాళ్లతో కూడుకున్న పోలీసు వృత్తిలో ఏరోజుకారోజు కొత్తరకమైన సమస్యలు ఎదురవుతాయన్నారు. వాటిని అధిగమించి విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. జిల్లా ప్రజల శాంతి భద్రతతో పాటు.. వివిధ రకాల నేరాల గురించి చైతన్య పరుస్తూ, జిల్లా ప్రజల రక్షణలో ఎల్ల వేళలా ముందుంటామన్నారు. గత ఏడాదికన్న మెరుగైన ఫ లితాలు రాబట్టుకునేందుకు, వృత్తి నైపుణ్యాలను మెరుగు పరుచుకొని, పెరిగిన సాంకేతికతను వినియో గించుకొని మరిన్ని మంచి ఫలితాలు రాబట్టడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్, సంగారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్, సంగారెడ్డి పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, ఇన్‌స్పెక్టర్ చంద్రయ్య, సబ్-డివిజన్ ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-పటాన్‌చెరు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ పార్క్ హెూమ్స్, ఏపీఆర్ ప్రవీణ్ లగ్జరియా హెూమ్స్ కాలనీలలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి మూడోసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెలే ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరి ఆదరాభిమానాలతో మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించినట్టు తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గంలో ప్రజల ఆకాంక్షలు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనుల రూపకల్పన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సుధాకర్, ఆయా కాలనీల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

జోగిపేటలో అయ్యప్ప స్వాముల పల్లకి సేవ



నవతెలంగాణ-జోగిపేట

జోగుపేట పట్టణంలో అయ్యప్ప స్వాములు పల్లకి సేవ, ఆభరణాల ఊరేగింపు కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వ హించారు. స్థానిక రాజరాజేశ్వరి మందిరం నుంచి ప్రారంభమైన కార్యక్రమం హౌసింగ్ బోర్డ్ లోని అయ్యప్ప దేవాలయం వరకు కొనసాగింది. అయ్యప్ప స్వామి డీజే పాటలకు స్వాములు నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. పట్టణానికి చెందిన 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అయ్యప్ప స్వాముల దీవెనలు తీసుకున్నారు. పల్లకి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్టిబాబు భజన మండలికి విరాళాన్ని అందించారు. 1వ వార్డు కౌన్సిలర్ శివశంకర్ అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి దేవాలయం వద్ద మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పులుగు గోపాలరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల రాంబాబు, ఉపాధ్యక్షులు రాజు, సత్యం, నాయకులు మెట్టు రమేష్, నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు బిర్లా శంకర్, మహేష్ యాదవ్, నాగరాజు , గురు స్వాములు అనిల్ గౌడ్, సంతోష్, అనంత రాజ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, అనిల్, విజయ్, రామకృష్ణ, స్వాములు నరేష్, రాజేష్ పాల్గొన్నారు.

బొల్లారంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలోని 'క్రీస్తు పునరుత్థాన శక్తి ప్రార్ధనా మందిరం', న్యూ బేతెస్తా ప్రార్థనా మందిరాల్లో నూతన సంవత్సరం-2024 వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఆయా ప్రార్థన మందిరాల సభ్యులు ఆయన్ను శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని యేసుక్రీస్తును ప్రార్థించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సరం సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో తాము ఎన్నుకున్న రంగంలో ప్రతీ ఒక్కరు దిగ్విజయంగా ముందుకు సాగాలన్నారు. ఐకమత్యంతో అన్నదమ్ముల వలే కలిసిమెలిసి.. సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. క్రీస్తు పునరుత్థాన శక్తి ప్రార్థనా మందిర స్థల మరియు చర్చి నిర్మాణ సమయంలో చర్చి సభ్యులు ఎదుర్కొన్న సమస్యలను.. నిర్మాణ ప్రక్రియలో తన సహకారాన్ని గుర్తుచేశారు. నాడు చర్చి నిర్మాణానికి అండగా నిలబడిన విధంగానే ఇప్పుడు స్లాబ్ పూర్తి నిర్మాణానికి తన సొంత నిధులతో కాంక్రీట్ వేయిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు డేవిడ్,శంకర్ బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు డాక్టర్ రవికుమార్,తూపల్లి రాజశేఖర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మోజేష్, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

- ఆదివారం రాత్రి నుంచే సంబురాల్లో జనం
- సోమవారం ఉదయం నుంచే ఆలయాలకు

పోటెత్తిన భక్తులు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 2024 నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. కొత్త సంవత్సర వేడుకల్లో యువకులు, వృద్ధులు, పిల్లలు అన్ని వర్గాల వారు ఆనందంగా పాల్గొన్నారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. కేకులు కట్ చేస్తూ డాన్సులు కేరింతలతో ఉత్సాహంగా గడిపారు. ప్రతి ఇంటి ముంగిళ్లలో హ్యాపీ న్యూ ఇయర్-2024 అంటూ ఆడపడుచులు రంగవల్లికలను అందంగా తీర్చిదిద్ది 2024 స్వాగతం పలికారు.

దేవాలయాల్లో పూజలు..

నూతన సంవత్సరం మొదటి రోజున మండలంలోని బొంతపల్లి వీరభద్ర స్వామి, కొడకంచి ఆదినారాయణ స్వామి, జిన్నారం కోదండ రామాలయం, హనుమాన్ దేవాలయం, జగంపేట శివాలయం, శివానగర్ శివాలయం, గడ్డపోతారం, కిష్టయ్య పల్లి, దేవాలయాలతో పాటు మంగంపేట సీతారామచంద్రస్వామి ఆలయాల్లో అయా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతామూర్తులను దర్శించుకున్నారు. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం, కొడకంచి ఆదినారాయణ స్వామి ఆలయంలో వివిధ గ్రామాల నుంచి వెళ్లిన భక్తులు భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు.



'భీం కోరేగాం' అమరులకు ఘన నివాళ్లు





నవతెలంగాణ-సంగారెడ్డి, హత్నూర

భీం కోరేగాం యుద్ధంలో అమరులైన వీరులను స్మరిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కేవీపీఎస్, అంబేద్కర్, సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి.. అమరుల చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. నివాళులు అర్పిం చారు. హత్నూర మండలంలోని దౌల్తాబాద్‌లోనూ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి.. భీం కోరేగాం అమరులకు నివాళ్లర్పించారు. ఈ సందర్యభంగా సంగారెడ్డిలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, దళిత సీనియర్ నాయకులు నాగన్న, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌లు, దౌల్తాబాద్‌లో తుర్కల ఖానాపూర్ ఎంపీటీసీ సభ్యులు, సామా జిక ఉద్యమ కార్యకర్త మీనంపల్లి కిషన్ రావులు మాట్లాడుతూ.. 1818 జనవరి 1న మహారాష్ట్ర పూనే ప్రాంతంలో గల భీం నది ఒడ్డున.. కోరేగాం గ్రామం వద్ద బ్రాహ్మణ పీష్వా సైన్యానికి, మహార్ దళితుల వీరులకు మధ్య యుద్ధం జరిగిందన్నారు. వేల ఏండ్లుగా కొనసాగుతున్న దుర్మార్గమైన కులవివక్ష, బానిసత్వం సామాజిక ఆర్థిక వివక్షతకు వ్యతిరేకంగా.. తమ అస్తిత్వం కోసం మహార్ వీరులు యుద్ధానికి దిగారన్నారు. కేవలం 500 మందితో 28వేల పీష్వా సైన్యాన్ని చిత్తుగా ఓడించి.. మహార్ దళితులు విజయం సాధించారన్నారు. ఈ యుద్ధం ఈదేశంలో ఆర్థిక సామాజిక పోరాటాలకు పునాది వేసిందన్నారు. ఈ స్ఫూర్తి తోనే మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో మనువాదంపై పెద్ద ఎత్తున పోరాడినారన్నారు. బ్రాహ్మణవాద ఆధిపత్యానికి వ్యతిరేకంగా పీడిత వర్గాలను ఐక్యం చేశారన్నారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ మతోన్మాద విధానాలను అమలు పరుస్తూ దేశ వ్యాప్తంగా దళితులపైన దాడులు చేస్తున్నదని మాణిక్, నాగన్న, దుర్గాప్రసాద్‌లు విమర్శించారు. భారత రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని అమలు చేసేందుకు పూనుకున్నదన్నారు. భీం కోరేగాం అమరవీరుల స్ఫూర్తితో రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రలను, మనువాదనికి వ్యతిరేకంగా, ఆర్థిక సామాజిక హక్కుల సాధన కోసం పోరాడుదామని పిలుపనిచ్చారు. ఈ కార్యమాల్లో సంగారెడ్డిలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది కోర్మోని సుభాష్, జిల్లా కమిటీ సభ్యులు కొత్తపల్లి మహేష్, దళిత సంఘాల నాయకులు బేలూరు సురేష్, సాగర్, యాదగిరి, బాలయ్య, సాయితేజ, దౌల్తాబాద్‌లో సీడ్ ఎన్జీవో కాశయ్య స్వామి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు హన్మంతు, ఉపాధ్యక్షులు మచుకూరి శ్రీకాంత్, మీనంపల్లి సురేష్, పవన్ కళ్యాణ్ నరేందర్, దౌలపురం నర్సింహులు, చిలుకయ్య, మిద్దే సత్య నారాయణ, మిద్దె రాజు తదితరులు పాల్గొన్నారు.

ముత్యంరెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం

నవతెలంగాణ-దుబ్బాక



మాజీ మంత్రి దివంగత చెరుకు ముత్యం రెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దామని కాంగ్రెస్ దుబ్బాక మండల అధ్యక్షుడు కొంగరి రవి అన్నారు. దుబ్బాక అభివృద్ధిలో ముత్యంరెడ్డి కృషి, అకుంఠిత దీక్ష మరువలేనివని కొనియాడారు. ముత్యంరెడ్డి 97వ జయంతి సందర్భంగా సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ముత్యంరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. కాంగ్రెస్ దుబ్బాక మండల ఉపాధ్యక్షుడు కద్దూరి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆకుల భరత్, మంద శ్రీనివాస్, ఇస్తారిగళ్ళ మల్లేశం, అనంతుల రాజుల బిల్ల బాలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణం సమీపంలోని హైదరాబాద్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ మరకత మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు సుహాసిని రెడ్డి, రవీందర్ రెడ్డి లు పాల్గొని మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్, ఎద్దు మల్లేష్ యాదవ్, నిర్వాహకులు రాజు యాదవ్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

నవతెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రంలో నేడు(మంగళవారం) విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్టు విద్యుత్ ఏఈ ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో వినియో గదారులు నేరుగా అధికారులను కలిసి విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. టీఎస్ఎస్పీడీసీఎల్ టేక్మాల్ ఆఫీస్ లో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 4:30 నిమిషాల వరకు ఈసదస్సును ఉంటుందన్నారు. వినియోగదారులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల అభివృద్ధి

నవతెలంగాణ-కొల్చారం

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు అభివృద్ధి చేకూరుతుందని మండల కుమ్మరి సంఘం అధ్యక్షులు, పైతర గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుమ్మరి భూమయ్య అన్నారు. సోమవారం ఆయన నూతన సంవత్సరం సందర్భంగా ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత ఇందిరమ్మ పాలనలో అట్టడుగు వర్గాలకు అనేక రకాల లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో అనేక రకాల దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇందిరమ్మ పాలనలో పోడు భూములకు పట్టాలు, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ ల అమలును క్రమంగా అమలు చేస్తున్నారన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హామీల అమలులో ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని ప్రజా పాలన ద్వారా ప్రజలకు మరింత లబ్ధి చేకూరతుందన్నారు.కార్యక్రమంలో నాయకులు అంతయ్య, శేఖర్, శివ తదితరులు ఉన్నారు.

ఘనంగా మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జయంతి

నవతెలంగాణ-మిరుదొడ్డి



తొగుట మండల్ తుక్కాపూర్‌లో మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తూక్కాపూర్ గ్రామంలోని శృతి వనంలో మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెరుకు ముత్యంరెడ్డి సతీమణి చెరుకు విజయమ్మ అల్వాల సర్పంచ్ యేనగంటి కిష్టయ్య మాట్లాడుతూ.. చెరుకు ముత్యంరెడ్డి దుబ్బాక నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా, మంత్రిగా, అంచనాల కమిటీ చైర్మెన్‌గా, టీటీడీ బోర్డు మెంబర్‌గా ఉండి దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. ఆయన చూపిన బాటలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ అధ్యక్షులు బర్రెంకాల స్వామి గొడుగు దామోదర్ చిక్కుడు గోపాల్ చిక్కుడు సోషల్ మీడియా స్వామి కర్ణాకర్ యాదగౌడ్ లచ్చగౌడ్ మల్లేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాయపోల్ : దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత దివంగత మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డికే దక్కుతుం దని రాయపోల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో దివంగత మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులన్నీ దివంగత మాజీ మంత్రి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాత్రమే చేశారని చెప్పారు. బీఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు మేము అంటే మేము అని గొప్ప లు చెప్పుకుంటూ ఒకరినొకరు విమర్శలు చేసుకోవడానికే ఉన్నారు తప్ప నియో జకవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దయాకర్, మండల అధి.కార ప్రతినిధి కొత్తపల్లి కృష్ణ గౌడ్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్, నాయకులు కిష్టారెడ్డి, లక్ష్మారెడ్డి, కరుణాకర్,గొల్లపల్లి మహేష్,పుర్ర నర్సిం లు, వెంకట్, దుర్గా రెడ్డి, సందీప్, రామారం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



తొగుట : దుబ్బాకను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ముత్యంరెడ్డికే దక్కుతుందని ఆయన సతీమణి చెరుకు విజయమ్మ మండల అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. సోమవారం మండలం లోని తుక్కాపూర్ ఎక్స్ రోడ్ వద్ద మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముత్యంరెడ్డి దుబ్బాక నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా, మంత్రిగా, అంచనాల కమిటీ చైర్మన్‌గా, టీటీడీ బోర్డు మెంబర్‌గా ఉన్న సమయంలో దుబ్బాకను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలో ఉండి దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత ముత్యంరెడ్డికు దక్కుతుందన్నారు. ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలు ఎప్ప టికీ మర్చిపోరని, దుబ్బాక ప్రజల మనసులలో అభివృద్ధి ప్రదాతగా నిలిచిపోయారని కొనియాడా రు.ఆయన చూపిన బాటలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి,తొగుట సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్,మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, నాయకులు మహిపాల్ రెడ్డి, తుక్కాపూర్ గ్రామ అధ్యక్షుడు బర్రెంకల స్వామి, సంతు,రాజు, కనికి స్వామి,గోపాల్,స్వామి,చిక్కుడు బాలమల్లు, బషీర్, రాములు, నాగరాజు,ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ బుర్ర నరసింహులు, రమేష్, నరసవ్వ, వివిధ గ్రామాలకు చెందిన అధ్యక్షులు,నాయకులు బుట్టి ప్రభాకర్,రామస్వామి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు?

గాగీల్లపూర్‌లో అవిష్కరణకు నోచుకోని అంబేద్కర్ విగ్రహం

- గత జయంతికి వాయిదా పడిన విగ్రహావిష్కరణ
- సర్పంచ్ స్వంత ఖర్చులతో విగ్రహ నిర్మాణం పూర్తి
- ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపాలని గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-బెజ్జంకి

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను దేశ ప్రజలందరూ మహనీయుడిగా కొనియాడుతున్నారు. అంబేద్కర్ కొందరికే కాదని.. అందరివాడని ఆయన జీవిత చరిత్ర గురించి ఆయా సందర్భాల్లో గొప్పగా చెబుతుంటారు. ఇంతవరకు బాగానే ఉన్న గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో నేటికీ వివక్ష ఎదురవుతూనే ఉంది. రాష్ట్రంలో వివక్షను దాటుకుని నిర్మాణం పూర్తి చేసుకున్న ఎన్నో అంబేద్కర్ విగ్రహాలు సైతం నిర్లక్ష్యం వల్ల ఆవిష్కరణకు నోచుకోక మురుగులో మగ్గుతున్నాయి. మండల పరిధిలోని గాగీల్ల పూర్‌లో విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సన్నద్ధమై ప్రజాప్ర తినిధుల నిర్లక్ష్యం వల్ల వాయిదా పడింది. గత ఏడాదిగా ఆవిష్కరణకు నోచుకోక అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం కోసం గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఇంకెన్నాళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని పలువురు పేర్కొ ంటున్నారు. ఇప్పటికైనా మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అంబే ద్కర్ విగ్రహావిష్కరణకు ప్రత్యేక చొరవచూపాలని గ్రామస్తులు విన్నవిస్తున్నారు.

సర్పంచ్ స్వంత ఖర్చులతో..

గాగీల్లపూర్ గ్రామంలో సర్పంచ్ అన్నాడి సత్యనారాయణరెడ్డి తన స్వంత ఖర్చులతో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పూర్తి చేసి గత ఏడాది అంబేద్కర్ జయంతి రోజున విగ్రహావిష్కరణకు సన్నద్ధం చేశారు. అనివార్య కారణాలతో విగ్రహావిష్కరణ కార్యక్రమం వాయిదా పడింది. సర్పంచ్ తన స్వంత ఖర్చులతో విగ్రహ నిర్మాణం పూర్తి చేసిన విగ్రహావిష్కరణ వాయిదాపడడంతో గ్రామస్తులు నిరాశలో ఉన్నారు.

ఏడాదిగా ఎదురుచూపులు..

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ మహోత్సవం కోసం ఏడాదిగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది అంబేద్కర్ జయంతి రోజు విగ్రహావిష్కరణకు పంచాయతీ పాలకవర్గం, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సన్నద్ధమవ్వగా అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు సమయాభావం వల్ల విగ్రహావిష్కరణ కార్యక్రమం వాయిదా పడింది. వాయిదా పడిన రోజు నుండి నేటి వరకు అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు పునరాలోచన చేయక పోవడం అంబేద్కర్ విగ్రహలపై నిర్లక్ష్యం కొనసాగుతుందనడానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ యువజన సంఘం, ప్రజా సంఘాల నాయకులు గాగీల్లపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహావిష్కరణపై చొరవచూపాలని పలువురు విన్నవిస్తున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ..

- పలువురికి గాయాలు

నవతెలంగాణ-బెజ్జంకి

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ స్టేజ్ వద్ద సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చీలాపూర్ గ్రామానికి చెందిన తోట సంపత్ తన బైక్‌పై కరీంనగర్ నుంచి స్వగ్రామానికి వస్తున్నాడు. అదే సమయంలో వీరాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి తిరుపతి, రేవోజు రమేశ్ అనే ఇద్దరు యువకులు మండల కేంద్రం నుంచి ద్విచక్ర వాహనంపై వారి స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో ముత్తన్నపేట గ్రామ స్టేజ్ వద్ద ఈ రెండు బైక్‌లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో తోట సంపత్‌కు తీవ్ర గాయాలవ్వగా మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా అంతకు ముందు మండల కేంద్రంలోని వ్యాపారితో వీరాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వాగ్వాదం చేసుకున్నట్టు సమచారం. ఇద్దరు యువకులకు గాయాలవ్వడంతో కరీంనగర్ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు...

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పెద్దశంకరంపేటతో పాటు మండల పరిధిలో ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వరకు ఘనంగా జరిపారు. నూతన సంవత్సర కేకులను కట్ చేసి పలువురు ఒకరికొకరు తినిపించుకున్నారు. కాగా నూతన సంవత్సరం తొలిరోజు సోమవారం కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి.. ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సంగప్ప ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని హైదరాబాద్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ మరకత మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు గత రెండ్రోజులుగా జరుగుతున్నాయి. ఈ జాతర ఉత్సవాలకు సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నిర్వాకులు మల్లేష్ యాదవ్, రాజు యాదవ్‌లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ మాధవి జగదీష్, సత్యం గౌడ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

జైన దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రమైన కొల్చారంలోని జైన దేవాలయాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం రంగంపేట, పైతర చర్చిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పైతర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు నాగరాజు కూతురి తొట్టెల వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జైన దేవాలయ కమిటీ సభ్యులు సుమీర్ చంద్ పాండ్యా, రాజేష్, జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, సొసైటీ చైర్మన్ నాగూరి మనోహర్, రైతు సమితి చైర్మన్ గ్యాస్ కృష్ణ, ఆత్మకమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు సోమ నరసింహులు, దుర్గ ప్రసాద్ గౌడ్, సిద్ధు, ఎర్రోళ్ల శీను, ఎంపిటిసి ఎల్లయ్య, రంగంపేట, పైతర సర్పంచ్లు బండి సుజాత రమేష్, సంతోష ఎల్లేశం, నాయకులు తలారి దుర్గేష్, దుర్గేష్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, సుధాకర్, చర్చి ఫాస్టర్లు పాల్ చందర్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండల పరిధిలోని మూసాపేట చర్చిలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేయగా పలువురు ఒకరికొకరు కేక్‌ను తినిపించుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమ వారం వరకు ఘనంగా జరిపారు. కాగా నూతన సంవత్సరం తొలిరోజు సోమవారం కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుంచి భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట సర్పంచ్ అంజిరెడ్డి, ఉప సర్పంచ్ సంగయ్య, ఎంపీటీసీ రాజు నాయక్, నాయకులు దానంపల్లి నారా గౌడ్, జనార్ధన్, దాచా సంగమేశ్వర్, ఆర్యన్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



నవతెలంగాణ-మెదక్

నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ సిఎస్ఐ చర్చిలో నూతన సంవత్సర ఆరాధన స్థానిక సంఘ కాపరి డాక్టర్ టి. శాంత ఆధ్వర్యంలో జరిగింది. అర్ధరాత్రి జరిగిన ఆరాధన, ఉదయం జరిగిన ఆరాధనల్లో స్థానిక గురువులు శాంతయ్య వాఖ్య సందేశాన్ని అందించారు. 2024 అందరికీ మంచి జరగాలని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని దేవుని వాక్యాన్ని అనుసరించి జీవించాలని భక్తులకు సూచించారు. ఏసుక్రీస్తు దీవెనలు అందరిపై ఉంటాయన్నారు. భక్తులకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆరాధనలలో స్థానిక సహాయక గురువులు డేవిడ్ రిచర్డ్స్, జైపాల్, శ్రీనివాస్ సువర్ణరత్నంతో పాటు సంఘ నాయకులు సంపత్, సామ్సన్ సందీప్, ఫ్రాంక్ జాన్సన్, సువన్ డగ్లస్ ,నోబుల్ సన్, జోసఫ్ శాంతి కుమార్, దేవ ప్రకాష్, జాయ్ ముర్రే ,ప్రభుదయ, జాకబ్ ఫ్రాన్సిస్, సుశీల్, ప్రభుదాస్, శ్రీనివాస్, జోయల్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పెద్దశంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల, కొత్తపేట్, కమలాపూర్, దానంపల్లి, బుజరాన్‌పల్లి తదితర గ్రామాల్లో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను శ్రీ రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర బాధ్యులు సోమవారం ఇంటింటికి పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో హనుమాన్ మందిర్ నుంచి పురవీధుల గుండా శోభ యాత్ర నిర్వహించారు. ప్రతీ ఇంటికి అక్షింతలతో పాటు అయోధ్య రామాలయం ఫోటో.. కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర బాధ్యులు సీతారామారావు రవివర్మ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతీ ఒక్కరు ఆ కార్యక్రమాన్ని వీక్షించడంతోపాటు.. రాత్రి సమయంలో ప్రతి ఇంటి వద్ద 5 దీపాలను వెలిగించాలని సూచించారు. 500 ఏండ్ల భారతీయుల కల రామ మందిరం నిర్మాణం పూర్తవడంతో పాటు జనవరి 22న రాముని ప్రతిష్ఠ మహోత్సవం అయోధ్యలో జరుగుతుందని వివరిం చారు. శ్రీరామచంద్రుడు ప్రతీ ఒక్కరికి ఆదర్శప్రాయుడని.. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలన్నారు. కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర బాధ్యులు జైహింద్ రెడ్డి, సీతారామారావు, సర్వేశ్వర్, సతీష్ గౌడ్, మధు, రవి వర్మ, కృష్ణ, అనిల్, విశ్వేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా చర్చిలో ప్రార్థనలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోనీ సీయోను చర్చిలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ప్రత్యేక ప్రార్థన చేశారు. పాస్టర్ వినోద్ చేతుల మీదుగా క్రిస్టియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కేకు కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం భోజనాలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ వినోద్ మాట్లాడుతూ.. గతమంతా మంచే జరిగింది.. ఇప్పుడు కూడా అంతా మంచే జరగాలని ఆ ఏసుప్రభు దీవెనలు అందరిపై ఉండాలని ప్రార్థన చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్వేత, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.